**PRESS MONITOR**

Publication : Prajashakthi
Edition : Hyderabad
Date : September 22, 2016

***Headline:*** *Water Purifiers from HSIL*

# హెచ్‌ఎస్‌ఐఎల్ నుంచి నీటి శుద్ధి యంత్రాలు

## ఐదేళ్లలో టాప్3 స్థానం లక్ష్యం

ప్రజాశక్తి-బిజినెస్ బ్యూరో

ప్రముఖ శానిటరీ ఉత్పత్తుల కంపెనీ హెచ్‌ఎస్‌ఐఎల్ 'మూన్‌బౌ' పేరుతో నీటి శుద్ధి యంత్రాల (వాటర్ ప్యూరిఫైయర్) విభాగంలోకి ప్రవేశించింది. బుధవారం హైదరాబాద్‌లో ఈ విభాగంలో నాలుగు మోడళ్లను మార్కెట్లోకి విడుదల చేసింది. వీటి ధరలు రూ.12,990 నుంచి రూ.26,990గా నిర్ణయించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హెచ్‌ఎస్‌ఐఎల్ లిమిటెడ్ ప్రెసిడెంట్ రాకేష్ కౌల్ మాట్లాడుతూ ఈ రంగంలో వచ్చే మూడేళ్లలో 10 శాతం మార్కెట్ వాటా సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కాగా నాలుగైదు ఏళ్లలో ఈ మార్కెట్‌లో మూడో స్థానంలో నిలువాలని నిర్దేశించుకున్నామన్నారు. వ్యాటర్ ప్యూరియర్ అమ్మకాల వృద్ధిని బట్టి ప్లాంట్ ఏర్పాటును యోచిస్తున్నామన్నారు. అయితే ఇప్పుడే దీనిపై స్పష్టత ఇవ్వలేమన్నారు. ప్రస్తుతం అసెంబ్లింగ్ ద్వారా ఈ ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చామన్నారు. దేశంలో సంఘటిత వాటర్ ప్యూరిఫైయర్ మార్కెట్ ప్రస్తుతం 20-22 శాతం వృద్ధితో రూ.4,000 కోట్లుగా ఉందని అంచనా వేశారు. హెచ్‌ఎస్‌ఎల్ గ్రూపు 6 కోట్ల వినియోగదారులకు చేరువయ్యిందన్నారు.